## డిప్యూటీ సీఎంకు పే బ్యాక్ టు ది సొసైటీ సభ్యుల వినతి


భట్టికి శుభాకాంక్షలు తెలుపుతున్న సొసైటీ సభ్యులు

సత్తుపల్లి, జనవరి 7 : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మధిర క్యాంపు కార్యాలయంలో పే బ్యాక్ టు ది సొసైటీ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా విద్యార్థుల పోటీపరీక్షలకు శిక్షణ ఇస్తూనే 8 ఏళ్లుగా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో కూడా బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే పేర్లతో సెంట్రల్ డిజిటల్ లైబ్రరీలు, ఫంక్షన్‌హాల్స్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లకు అడ్డంకిగా ఉన్న జీవో 2ను రద్దుచేసి జీవో 5అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణరావు, జయపాల్, సీహెచ్.కనకయ్య, నాగేశ్వరరావు, సుబ్బారావు, నారాయణ, పుల్లయ్య, శంకర్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, శివకృష్ణ, ప్రవీణ్‌కుమార్, రత్నం, కృష్ణయ్య, థామస్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్

మధిర, జనవరి 7: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత ఆదివారం మధిర ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, టీయూఎఫ్ఐడీసీ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. భట్టిని కలిసిన వారిలో మొండితోక జయాకర్, వెంకటరెడ్డి, మున్సిపల్ ఏఈ నరేశ్‌రెడ్డి ఉన్నారు.

## 'పెద్దింటి'కి బ్రాహ్మణ సంఘం నేతల సన్మానం


సూర్యనారాయణమూర్తిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం బాధ్యులు

సత్తుపల్లి, జనవరి 7 : రాష్ట్ర మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజస్ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన గంగారం గ్రామానికి చెందిన ప్రముఖ పంచాంగ కర్త పెద్దింటి సూర్యనారాయణమూర్తిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య తరపున ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా స్మాల్, మైక్రో ఇండస్ట్రీస్‌కు సంబంధించి యువత ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపించేందుకు ఆర్థిక సాయం అందించి వారిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కొడిమెల అప్పారావు, ఊటుకూరి వినోదరావు, మాదిరాజు పుల్లారావు, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మల్లు నందిని

చింతకాని, జనవరి 7: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పందిళ్లపల్లి గ్రామంలో నిర్వహించనున్న మూడు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. మూడు రోజులపాటు జరిగే పోటీల్లో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ మ్యాచ్‌ను తిలకించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ గౌసియాబీ, ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, నాయకులు ఇనుకుళ్ల నాగసూరారెడ్డి, బ్రహ్మారెడ్డి, ఆదాం సాహెబ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

పెనుబల్లి, జనవరి7 : పాతకారాయిగూడెంలో మండల ఉపాధ్యక్షుడు నరుకుళ్ల కస్తూరి అత్త సీతమ్మ శనివారం మృతిచెందింది. మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి సీతమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కనగాల వెంకట్రావు, చింతనిప్పు సత్యనారాయణ, చీకటి మోహన్‌రావు, చింతనిప్పు శ్రీనివాసరావు, నరుకుళ్ల రాధాకృష్ణ, కోటమి ప్రసాద్, కర్నాటి భద్రారెడ్డి, వెంకట అప్పారావు, తడికమళ్ల శేఖర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు, జనవరి 7 : దిద్దుపూడి గ్రామానికి చెందిన మట్ట ఆదిశేషు ఇటీవల మృతిచెందాడు. వారి కుటుంబాన్ని మాజీఎమ్మెల్యే సండ్ర ఆదివారం పరామర్శించారు. ఆదిశేషు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట నాయకులు గోర్ల సంజీవరెడ్డి, పాల వెంకటరెడ్డి, పగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డా శంకర్‌రావు, మోరంపూడి శ్రీధర్, ముత్తయ్య, రామకృష్ణ, మోహన్‌రావు, వెంకటకృష్ణారెడ్డి, మట్టా రవి తదితరులు ఉన్నారు.


వేంసూరు : నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర, నాయకులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## సీపీఐ నాయకుడు మృతి

ఖమ్మం రూరల్, జనవరి 7: చింతపల్లి గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు తోట రమణయ్య ఆదివారం మృతిచెందారు. పార్టీ రాష్ట్ర నాయకుడు మహ్మద్ మౌలానా ఇతర నాయకులతో కలిసి చింతపల్లి వెళ్లి రామయ్య మృతదేహాన్ని సందర్శించి అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలి

బోనకల్లు, జనవరి 7: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు డీసీసీబీ సభ్యులు పైడిపల్లి కిశోర్, యువజన నాయకులు బీపీ నాయక్ ఆదివారం వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో భద్రూనాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# తెలంగాణ నుంచే సోనియాగాంధీ పోటీ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మల్లు భట్టి విక్రమార్క

వైరా రూరల్, జనవరి 7: తెలంగాణ నుంచే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రాన్ని ఇచ్చిన ఆమెకు ఇక్కడ విజయాన్ని కట్టబెట్టి తెలంగాణ ఇచ్చిన రుణాన్ని తీర్చుకుంటామన్నారు. అధికారంలోకి రాగానే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ప్రతిఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని, నల్లధనాన్ని తీసుకొస్తామని చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేటికీ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి రావడం కోసం కుటిల యత్నాలు ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పగడాల మంజుల, పమ్మి అశోక్, సూతకాని జైపాల్, బొర్రా రాజా, రాయల నాగేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.


డిప్యూటీ సీఎం భట్టిని సత్కరిస్తున్న టీఎన్‌జీవో నాయకులు

## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన నాయకులు

ఖమ్మం, జనవరి 7: టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్‌వీఎస్. సాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కల్లూరు, సత్తుపల్లి, మధిర యూనిట్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం అధ్యక్షురాలు శాభాసు జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, మెడికల్ ఫోరం అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, హాస్పిటల్ ఫోరం అధ్యక్షులు ఫిరంగి శ్రీను, ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం కార్యదర్శి రమణారెడ్డి, ఏఈవో ఫోరం అధ్యక్షులు నాగుల్ మీరా, బాషా, సరోజిని, అరుణ, జిల్లా బాధ్యులు పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం, జనవరి 7: మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు, కళాసారథి డాక్టర్ నాగబత్తిన రవి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రతి కళాకారుడిని ఆదుకోవాలని డిప్యూటీ సీఎంను కోరారు.

## కుట్టుమిషన్ పంపిణీ

వైరాటౌన్, జనవరి 7 : మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్నామని గాట్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. మధిరకు చెందిన నిరుపేద మహిళ జ్యోతికి కుట్టుమిషన్‌ను ఆదివారం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేర్ సెంటర్ ప్రారంభం

వైరాటౌన్, జనవరి 7 : వైరాలో నేత్ర ఐకేర్ సెంటర్‌ను ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, పొదిలి హరినాథ్, దార్న రాజశేఖర్, బొంతు రాంబాబు, యామాల గోపాలరావు పాల్గొన్నారు.

## చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించాలి

ఖమ్మం రూరల్, జనవరి 7: రాజ్యాంగపరంగా న్యాయవ్యవస్థలో చట్టబద్ధమైన హక్కులు పరిరక్షించబడటానికి తమ సంస్థ కృషి చేస్తున్నదని మానవ హక్కుల పరిరక్షణ ప్రజాసమితి జాతీయ చైర్‌పర్సన్ డాక్టర్ చలమల హైమావతి అన్నారు. ఆదివారం సాయిగణేశ్‌నగర్‌లో సమితి జిల్లా కార్యాలయాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. జాతీయ ఉపాధ్యక్షుడు బండి వెంకట్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షురాలు తోటకూర అంజమ్మ, రాష్ట్ర వైస్ చైర్మన్ భాగ్య, రాష్ట్ర సెక్రటరీ ధరణి, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, జేఏసీ రాజు, శ్రీదేవి పాల్గొన్నారు.

## 10 నుంచి 15 వరకు 9 మండలాల స్థాయి క్రీడలు

బోనకల్లు, జనవరి 7: సంక్రాంతిని పురస్కరించుకుని ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకు అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆళ్లపాడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు పోటీల నిర్వహణ కమిటీ సభ్యులు గంగుల పాపారావు, మరీదు చిన్న ముత్యాలు, మరీదు వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మధిర, బోనకల్లు, ముదిగొండ, చింతకాని, వైరా, కొణిజర్లతో పాటు, ఏపీలోని వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు.

## గురుకులాల్లో ప్రవేశ దరఖాస్తు గడువు పెంపు

కల్లూరు, జనవరి 7 : ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను 2024-25కి ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో దరఖాస్తులకు గడువు ఈ నెల 20వ తేదీ వరకు పెంచినట్లు కల్లూరు గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత ఆదివారం తెలిపారు. ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని వివరించారు. ఫిబ్రవరి 11న రాత పరీక్ష ఉంటుందన్నారు. మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక ఉంటుందని, వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

## 'పది' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రఘునాథపాలెం, జనవరి 7: వారంతా కలిసి ఒకచోట చదువుకున్నారు.. పై చదువులకు తలోదిక్కు పోయి..ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు నాటి స్నేహితులంతా ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఈ చక్కటి కలయికకు ఖమ్మం నగరంలోని కొలిపాక ఫంక్షన్‌హాల్ వేదికైంది. కామేపల్లి మండలం కొమ్మినేపల్లి హైస్కూల్‌లో 1990-91లో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగవాతావరణంలో జరిగింది. నాడు చదువులు చెప్పిన గురువులు కన్నన్‌బాబు, శంకరయ్య, రాజారావు, చంద్రశేఖర్‌ను ఆహ్వానించి సన్మానించారు. 33 ఏళ్ల తరువాత కలుసుకోవడంతో నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థులు వెంకటాచారి, ముత్తయ్య, శ్రీనివాస్, బిక్షమయ్య, రామారావు, రవి, జానీ, సత్యనారాయణ, సీతారాములు, మురళీకృష్ణ, అన్నపూర్ణ, సామ్రాజ్యం, రజిత, అనిత, మాధవి, ఉమాదేవి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ

బోనకల్లు, జనవరి 7: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆరు గ్యారెంటీల పథకాల కోసం మండలంలో 17,391 దరఖాస్తులు వచ్చాయని ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి వెంగమాంబ తెలిపారు. ఆదివారం మండల కార్యాలయంలో ప్రజలు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు. పథకాల కోసం 16,811, రేషన్ కార్డుల కోసం 580 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్ కార్యక్రమాన్ని ఎంపీడీవో అశోక్ పర్యవేక్షిస్తున్నారు.

చింతకాని, జనవరి 7: మండల వ్యాప్తంగా ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్ పక్రియ పకడ్బంధీగా పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయశాఖ ఏడీ, మండల ప్రత్యేకాధికారి సతీశ్ అన్నారు. ఆదివారం ఆయన చింతకానిలోఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి ఆపరేటర్లకు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ రమేశ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కూసుమంచి, జనవరి 7: ప్రజాపాలన గ్రామ సభల్లో మండలంలో 21,613 దరఖాస్తులు వచ్చాయని, వాటినిఆన్‌లైన్ చేస్తున్నట్లు ఎంపీడీవో రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపీవో రామచందర్ రావు, డీటీ శ్రీనివాస్, సీహెచ్‌వో వలీయుద్దీన్, ఈ సీ కరుణ, ఏపీవో అప్పారావు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పెనుబల్లి, జనవరి7 : ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వ పథకాల కొరకు దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. గత నెల 28 నుంచి ఈ నెల 6 వరకు మండల వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరించారు. మండలంలో 19,429 దరఖాస్తులు స్వీకరించారు. అత్యధికంగా 1268 పెనుబల్లిలో, 232 దరఖాస్తులు రామచంద్రాపురంలో స్వీకరించారు.

## ఇల్లు కూల్చారంటూ ఆందోళన

కొణిజర్ల, జనవరి7 : గత పదేళ్లుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న తన పూరిపాకను కూల్చివేశారని ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని పెద్దగోపతి పంచాయతీ బొట్లకుంట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ప్రకారం పెద్దగోపతికి చెందిన బంటు రామకృష్ణ, స్వాతి అనే దంపతులు పెద్దగోపతి నుంచి బొట్లకుంట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గత పదేళ్ల క్రితం పూరిపాక ఏర్పాటు చేసుకొని కల్లుగీత కార్మికుడిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల గ్రామస్తులు ఆ స్థానంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు ఆ స్థలంలో విగ్రహ ఏర్పాటు విషయమై రామకృష్ణకు, స్థానికులకు మధ్య వివాదం నెలకొన్నది. పదేళ్లుగా నివాసం ఉండటంతో పాటు, గ్రామపంచాయతీ నుంచి అనుమతి నీటిపంపు, కరెంట్ మీటర్ సైతం మంజూరైందని, తన ఇంటిని తొలగించవద్దని కోర్టు ద్వారా స్థానికులకు నోటీసులు పంపించారు. పాఠశాల ఆవరణలో కల్లు విక్రయించడంతో పాటు, రోడ్ల పక్కన అభ్యంతరకరంగా ఇల్లు నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు ఆదివారం ఉదయం పూరిపాకను పీకివేశారు. ఈ విషయమై ఇరువర్గాల వారు పరస్పరం పోలీస్‌స్టేషన్లలో ఆదివారం ఫిర్యాదు చేశారు.

## రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, జనవరి7: రైలు నుంచి జారీ పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. ఎర్రుపాలెం- తొండలగోపవరం రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడని తెలిపారు. మృతుడు సుమారు 45 సంవత్సరాలు వయస్సు కలిగి ఉంటాడని అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని ఖమ్మం అన్నం ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం నివాసరావు సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఖమ్మం జీఆర్‌పీ ఎస్సై పీ భాస్కర్‌రావు కేసు నమోదు చేయగా మధిర ఆర్‌పీఎఫ్ ఇన్‌చార్జి ఎస్ వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిసిన వారు 9963641484, 8712658589 ను సంప్రదించాలని కోరారు.

## చెట్టుకు ఢీకొన్న బైక్ : యువకుడి మృతి

ఖమ్మం రూరల్, జనవరి 7: చెట్టుకు ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో అక్కడికక్కడే యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలయపాలెం మండలం జూపెడ గ్రామానికి చెందిన ముమ్మడి ఉపేంద్రాచారి రూరల్ మండలంలోని పెద్దతండాలో నివాసం ఉంటూ తన కుమారుడు శేఖర్ (26)తో కలిసి కార్పెంటర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కురవిలో శుభకార్యానికెళ్లి తిరిగి రాత్రి ద్విచక్ర వాహనంపై ఖమ్మం వస్తుండగా మారెమ్మతల్లి దేవాలయం రోడ్‌లో చెట్టుకు బైక్ ఢీకొని శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని ఎస్సై సురేశ్ తెలిపారు.

## వ్యాన్, బైక్ ఢీ : వ్యక్తి మృతి

తల్లాడ, జనవరి 7 : వ్యాన్, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందినఘటన మిట్టపల్లి గ్రామసెంటర్ వద్ద ఆదివారం చోటు చేసుకున్నది.వివరాలిలా ఉన్నాయి. రామానుజవరం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణారెడ్డి (60) అనే వ్యక్తి సోదరుడు బొగ్గుల వెంకటరెడ్డితో కలిసి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా తల్లాడ వైపు నుంచి కల్లూరు వైపు ఒరిస్సా కూలీలను ఎక్కించుకొని వెళ్తున్న వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొగ్గుల కృష్ణారెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య 10 ఏళ్ల క్రితమే మృతి చెందగా ఇద్దరు కుమారులు మతిస్థిమితం లేకపోవడంతో వీరికి సపర్యలు చేస్తున్నాడు. తండ్రి మృతితో కుమారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఏఎస్సై జీ.వీ.ఆర్. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి రూరల్, జనవరి 7 : విద్యారంగంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మండల మహాసభల్లో డిమాండ్ చేశారు. స్థానిక మదర్‌థెరిస్సా విద్యాలయంలో ఆదివారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో మనువాద పోకడలతో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీదేవి, ప్రసాద్, ఈశ్వరాచారి, రహీనాబేగం, వెంకటేశ్, జగన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి'


కొణిజర్ల : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

కొణిజర్ల, జనవరి 7 : ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని , పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు అన్నారు. ఆదివారం నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభకు మండల కమిటీ అధ్యక్షుడు లాల్‌సయ్యద్ అధ్యక్షత వహించగా టీఎస్‌యూటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు.

తల్లాడ, జనవరి7 : తల్లాడ మండల యూటీఎఫ్ మహాసభను ఆదివారం నిర్వహించారు. ఈ సభలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని పలువురు కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కే. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బీ.సుధాకర్‌ను ఎన్నుకున్నారు.

## బీఆర్ఎస్ నాయకుడి ఇంటిపై దాడి హేయమైన చర్య

ఖమ్మం సిటీ, జనవరి 7: బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు అబ్బాస్ ఇంటిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్తాఫా అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని బాధితుడి భార్య సమీరా ఖండించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అబ్బాస్ సతీమణి సమీరా, తమ్ముడు అఫ్జల్, రషీద మాట్లాడారు. తామంతా ఇంట్లో ఉండగా శనివారం సాయంత్రం ముస్తాఫా అనుచరులు ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడి ఆడవాళ్లు అని కూడా చూడకుండా దాడి చేసి ఇంట్లో, ఒంటిపైనా ఉన్న బంగారాన్ని తీసుకెళ్లారని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. విలేకరుల సమావేశంలో దూదేకుల సంఘం నాయకురాలు షకీనా, హజరబీ, జమాల్‌బీ, అలీమా తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోరీపై కేసు

సత్తుపల్లి రూరల్, జనవరి 7 : పట్టణంలోని సిద్ధారం రోడ్‌కు చెందిన కొండ్రు క్రాంతికుమార్ ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. శనివారం రాత్రి తన ద్విచక్రవాహనానికి హ్యాండిల్ లాక్ వేసి ఇంటి ముందు పార్కు చేసి ఉంచాడు. అయితే తెల్లవారేసరికి వాహనం కనిపించలేదని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ముగిసిన ఆర్టీసీ వనభోజనాలు


బహుమతులు అందిస్తున్న ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లి, జనవరి 7 : రీజినల్ మేనేజర్ వెంకన్న సూచనలతో డిపో ఆవరణలో చేపట్టిన ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనాల కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు ఉద్యోగులంతా ఆటపాటలతో ఉల్లాసంగా గడపగా మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్రీడలు నిర్వహించి విజేతలకు డీఎం రాజ్యలక్ష్మి బహుమతులు ప్రదానం చేశారు. ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు మానసిక ఉల్లాసం కోసం వనభోజన కార్యక్రమం నిర్వహించామన్నారు.

## 'కోటమైసమ్మ'కు భక్తుల ప్రత్యేక పూజలు


ఆలయంలో ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కారేపల్లి, జనవరి 7 : ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. పూజారి కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక, గోత్రనామ పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.పలువురు వాహన పూజలు జరిపించుకున్నారు. ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామరావు, దేవాదాయశాఖ అధికారి శ్రీనివాసాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం


హాజరైన పూర్వవిద్యార్థులు

పెనుబల్లి, జనవరి 7 : వీ.ఎం.బంజర ఉన్నత పాఠశాలలో 1988-89 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులపై ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. ఒకే చోట సమావేశపరిచిన తోటి స్నేహితులు పులిచర్ల నాగప్రసాద్, నాళ్ల నాగేశ్వరరావు, చలమాల విఠల్‌రావు, సత్యనారాయణను అభినందించారు.

## ఉప్పలమ్మతల్లి ఆలయంలో చోరీ

మధిరరూరల్, జనవరి 7: దెందుకూరు- నిధానపురం క్రాస్ రోడ్డు వద్ద ఎల్లమ్మ ఉప్పలమ్మ తల్లి ఆలయంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయ హుండీని పగలగొట్టారు. ఆలయ పూజారి చిన్ననాగయ్య పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జమలాపురం ఆలయ మాజీ చైర్మన్ మృతి

ఎర్రుపాలెం, జనవరి 7: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ మాజీచైర్మన్ ఉప్పల శివరాంప్రసాద్ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, జడ్పీటీసీ శీలం కవిత, బీఆర్ఎస్ నాయకులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, మూల్పూరి స్వప్న, శ్రీనివాసరావు, శైలజ, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

## ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ


అయోధ్య రామమందిర అక్షింతలు అందిస్తున్న భక్తులు

కూసుమంచి, జనవరి 7: ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని అర్చకుడు దేవులపల్లి శివరామయ్య ఆదివారం ప్రారంభించారు. అయోధ్యలోని శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ సీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ అంకురార్పణ సమయంలో ఉపయోగించిన అక్షింతలను పంపిణీ చేస్తున్నామని జిల్లా బాధ్యులు పెరిక బాలాజీ, నేరెళ్ల శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో కూసుమంచి బాధ్యులు గడ్డం వెంకటేశ్వర్లు, సర్పంచ్ చెన్నా మోహన్, ఆలయ కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకన్న, గుడ్ల కోటయ్య, వీరవెల్లి వెంకన్న, అర్వపల్లి వీరస్వామి, అపర్వపల్లి వెంకటేశ్వర్లు, ఇమిడిశెట్టి సంతోష్, బెల్లంకొండ శరత్, వెంకన్న, చంద్రయ్య, ఖగేందర్, విజయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైరాటౌన్, జనవరి 7 : వైరా 2వ వార్డులో కౌన్సిలర్ బత్తుల గీత శ్రీనివాసరావు దంపతులు, 5వ వార్డులో ఆర్ఎస్ఎస్ వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య ఆలయ తలంబ్రాలను వార్డులో ఇంటింటికి తిరుగుతూ తలంబ్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు, తురక విజయ, బత్తుల శ్రీను, బత్తుల శ్రీచర్ణలక్షిత్, శ్రీనిమిష్,లక్షిత్, బత్తుల సంధ్య, బండారు వసుంధర, గురుమహేందర్, అనుమోలు కుమార్, మిట్టపల్లి మంజుల, మాదినేని సునీత ప్రసాద్, వాసవి, అన్నపూర్ణ, జానకి, జ్యోతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్, జనవరి 7 : అయోధ్యలో విశిష్ట పూజలు అందుకున్న అక్షింతలను ఖానాపురం గ్రామంలో ఆదివారం ఇంటింటికి అందించారు. కార్యక్రమంలో ఏఐఎస్ రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, ముత్తినేని రామారావు, లాల్‌మహ్మద్, మట్టా హుస్సేన్, తోట సత్యం, కట్టా రంగారావు తదితరులు పాల్గొన్నారు.


వైరా టౌన్ : అక్షింతల పంపిణీలో భక్తులు